RNI-TELTEL/2017/72695

22 జనవరి 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :322

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య గ్యాప్ కొనసాగుతూనే ఉంది. గవర్నర్ తమిళిసైను కేసీఆర్ సర్కార్ మరోసారి పక్కనబెట్టింది. గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి శాసనసభ 8వ సెషన్ 4వ విడత సమావేశాలంటూ ప్రకటన వెలువడింది. మరోవైపు తనకు బడ్జెట్ సమావేశాలు, రిపబ్లిక్ డే ఆహ్వానం అందలేదని రెండు రోజుల క్రితం గవర్నర్ చెప్పారు. గతేడాది సెప్టెంబర్?లో ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించింది. అయితే అసెంబ్లీని ప్రోరోగ్ చేయలేదు. దీంతో గత సమావేశాలకు కొనసాగింపుగానే.. ఫిబ్రవరి సెషన్స్ కొనసాగనున్నాయి. గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు మొదలు

వివరాలు 2లో..

## పెట్టుబడులు 21000 కోట్లు

- ప్రపంచ వేదికలపై తెలంగాణ సత్తా
- భవిష్యత్ పెట్టుబడులకూ గమ్యస్థానం
- మంత్రి కేటీఆర్ పర్యటన విజయవంతం
- దావోస్ టూర్ సూపర్‌హిట్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ దావోస్ పర్యటన విజయవంతమైంది. కొత్త పెట్టుబడులతోపాటు భవిష్యత్ పెట్టుబడులకూ తెలంగాణను గమ్యస్థానంగా మార్చడంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాలను ఆయన సద్వినియోగం చేసుకొన్నారు. తెలంగాణలోని పెట్టుబడుల అనుకూల వాతావరణం, సమర్థ నాయకత్వం, పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే ప్రభుత్వ విధానాల ఫలితంగా నాలుగు రోజుల్లో రాష్ట్రానికి 21 వేల కోట్ల రూపాయల పెట్టుబడుల వరద పారేలా కృషిచేశారు. సీఎం కేసీఆర్ మార్గదర్శనం, మంత్రి కేటీఆర్ నాయకత్వ ప్రతిభ, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నిరంతర సమన్వయం, అలుపెరగని కృషితో దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో తెలంగాణ పేరు మార్మోగింది. కేటీఆర్ నేతృత్వంలోని బృందం స్విట్జర్లాండ్ దేశంలోని దావోస్‌లో ఈ నెల 16 నుంచి 20 వరకు అంతర్జాతీయ, దేశీయ దిగ్గజ కంపెనీ అగ్రనాయకత్వాలతో 52 సమావేశాలు.. ఆరు రౌండ్ టేబుల్ మీటింగ్స్, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆర్థిక వేత్తలతో రెండు చర్చా గోష్ఠులు నిర్వహించింది.


వివరాలు 2లో..

## సీపీఎస్ అమలు చేయాలని మంత్రి హరీశ్‌కు ఓయూ లెక్చరర్స్ విజ్ఞప్తి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఓయూ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రి హరీశ్ రావును కలిశారు. సీపీఎస్ లేదా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వచ్చే బడ్జెట్ లో సీపీఎస్ పెన్షన్ విధానానికి కేటాయింపులు జరిపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీంతో అధ్యాపకుల బృందం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఏడాదిగా తాము చేస్తున్న ప్రయత్నాలకు ఇప్పటికి ఫలితం దక్కిందని అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు.

## గల్లంతైన వారిలో ఒక మృతదేహం గుర్తింపు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సికింద్రాబాద్ ఫైర్ యాక్సిడెంట్ కేసులో గల్లంతైన ముగ్గురిలో ఒకరి డెడ్ బాడీని అధికారులు గుర్తించారు. ఫోమ్ ను ఉపయోగించడంతో బిల్డింగ్ వేడి కాస్త తగ్గడంతో లోపలికి వెళ్లిన ఫైర్ సిబ్బంది ఫస్ట్ ఫ్లోర్‌లో ఓ మృతదేహానికి సంబంధించి వెన్నెముకను గుర్తించారు. దాన్ని కిందకు తీసుకొచ్చిన పోలీసులు గాంధీ హాస్పిటల్?కు తరలించారు. మిగిలిన ఇద్దరి మృతదేహాల కోసం ఫైర్, క్లూస్ టీం, డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపు కొనసాగిస్తున్నారు. మిగిలిన ఫ్లోర్లలో వాళ్ల డెడ్ బాడీ దొరికే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదం

వివరాలు 2లో..

## ఇల్లు డ్యామేజ్ అయితే పూర్తి బాధ్యత మాదే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాంగోపాల్ పేట్ ఫైర్ యాక్సిడెంట్ లో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకుంటా మని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రమాదస్థలాన్ని పరిశీలించి సహాయ కచర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం బాధాకరమన్న ఆయన.. బిల్డింగ్ లో చిక్కుకుపో యిన ముగ్గురిని కాపాడేందుకు

వివరాలు 2లో..

## కేసీఆర్ తిట్లను ఏపీ ప్రజలు మరిచిపోలేదు

- ఏపీ ప్రయోజనాలను కేసీఆర్ దెబ్బతీశారన్న జీవీఎల్
- క్షమాపణలు చెప్పిన తర్వాతే కేసీఆర్ ఏపీలో అడుగు పెట్టాలని డిమాండ్
- బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి ఎవరూ వెళ్లబోరని వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ): :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏపీలో కూడా పార్టీని విస్తరించే అంశంపై పూర్తి స్థాయిలో దృష్టిని సారించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసీఆర్ పై బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ తిట్టిన తిట్లను, చేసిన అవమానాలను ఏపీ ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదని

వివరాలు 2లో..

## న్యూజిలాండ్ కొత్త ప్రధానిగా క్రిస్ హిప్కిన్స్!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** న్యూజిలాండ్ కొత్త ప్రధానిగా క్రిస్ హిప్కిన్స్ ఎన్నిక దాదాపు ఖరారైంది. అధికార లేబర్ పార్టీ నుంచి ఆయన ఒక్కరే పోటీలో ఉన్నారు. ఆదివారం జరగనున్న సమావేశంలో లేబర్ పార్టీ ఎంపీలందరూ కలిసి క్రిస్ హిప్కిన్స్ ను

వివరాలు 2లో..

## గద్దర్‌కు సీఎం కేసీఆర్ రూ. 150 కోట్లిచ్చిండు



**హైదరాబాద్(శుభ తెలంగాణ): :** ఖమ్మం బీఆర్ఎస్ సభ అట్టర్ ఫ్లాపైందని ప్రజాశాంతి అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. బీర్, బిర్యాని ఇచ్చినా జనం మాత్రం సభకు రాలేదని చెప్పారు. సీఎం కేసీఆర్ గద్దర్?కు రూ. 150 కోట్లిచ్చి మునోగుడు ఉపఎన్నికలో పోటీ చేయకుండా చేశారని ఆరోపించారు. పాలనాపరంగా కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. లక్షా డెబ్బై ఐదు వేల కోట్లు

వివరాలు 2లో..

## మీ శిక్షణకు రూ.75 వేలు ఖర్చయింది.. తిరిగివ్వండి!

తొలగించిన ఉద్యోగులకు విప్రో కంపెనీ నోటీసులు.. తాజాగా మాఫీ చేస్తున్నట్లు లేఖలు

- ఆ మొత్తాన్ని మాఫీ చేస్తున్నట్లు తర్వాత లేఖలు పంపిన కంపెనీ
- పనితీరు బాగాలేదంటూ 452 మంది ఫ్రెషర్లను తొలగించిన విప్రో
- కంపెనీ ప్రమాణాలకు సరిపోరంటూ ఆరోపించిన టెక్ దిగ్గజం

వివరాలు 2లో..




## పార్టీకి నష్టం కలిగేలా మాట్లాడితే చర్యలు తప్పవు

- తెలంగాణ కాంగ్రెస్ లో లుకలుకలు!
- ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలన్న రేవంత్ రెడ్డి
- లేకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తామని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పార్టీ నియమావళి ఉల్లంఘించేవారిని ఇక ఉపేక్షించేది లేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యకలాపాల్లో బాధ్యతగా పనిచేయని వారిని తప్పించి, కొత్తవారికి బాధ్యతలు అప్పగిస్తామని వెల్లడించారు. కోమటిరెడ్డిపై టీపీసీసీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని కొండా సురేఖ మీడియా ఎదుట వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించు కున్నాయి. కాగా, తెలంగాణ కాంగ్రెస్

వివరాలు 2లో..

## భూకబ్జా కేసులో బీఆర్ఎస్ కార్పొరేటర్‌అరెస్ట్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వరంగల్‌నగరంలో భూ కబ్జాకు యత్నించిన అధికార బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ ను పోలీసులు కటకటాల్లోకి నెట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి, సెకండ్ అడిషనల్? జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి ఖమ్మం జైలుకు తరలించారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు మోదీ.. పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని మోదీ హైదరా బాద్ పర్యటన ఖరారం యింది. ఫిబ్రవరి 13న ఆయన హైదరాబాద్ కు రానున్నారు. పర్యటనలో భాగంగా ఆయన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయను న్నారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే భారీ బహిరంగసభలో ఆయన పాల్గొని, ప్రసంగించనున్నారు. వాస్తవానికి ఈ నెలలోనే నగరానికి ఆయన రావాల్సి ఉంది. ఈ నెల 19న సికింద్రాబాద్ లో వందేభారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభానికి ఆయన రావాల్సి ఉన్నప్పటికీ... ఆయన బిజీ షెడ్యూల్ కారణంగా ఈ నెల 15కి కార్యక్రమాన్ని మార్చారు. ఆ రోజున ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్ గా

వివరాలు 2లో..

## అమెరికా అధ్యక్ష పీఠంపై కన్నేసిన భారత సంతతి మహిళ!

- రాబోయే ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిక్కీ హేలీ బరిలో నిలిచే అవకాశం
- గతంలో సౌత్ కరోలినా గవర్నర్ గా పని చేసిన హేలీ
- ప్రస్తుతం అమెరికా ఉపాధ్యక్షురాలిగా భారత సంతతికి చెందిన కమలా హారిస్

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అగ్రరాజ్యం అమెరికాలో మళ్లీ అధ్యక్ష ఎన్నికల వేడి మొద లైంది. ఓవైపు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ రహస్య పత్రాల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటుండగా.. మరోవైపు 2024 అధ్యక్ష ఎన్నికల అభ్యర్థుల విషయంలో చర్చ నడుస్తోంది.

# 3 నుంచి అసెంబ్లీ

- తొలిరోజే బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం
- సమావేశాలపై అసెంబ్లీ కార్యదర్శి నోటిఫికేషన్ జారీ
- మొదటిరోజే సభా సమయం, బిల్లులు, చర్చించనున్న అంశాలపై నిర్ణయించనున్న బీఏసీ సమావేశం
- బడ్జెట్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష
- కేటాయింపులపై ఆర్థిక శాఖ అధికారులకు దిశానిర్దేశం
- కేంద్ర బడ్జెట్ ఆధారంగా కేటాయింపులపై తుది నిర్ణయం

**హైదరాబాద్,:** ఫిబ్రవరి మూడు నుంచి రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. 8వ సెషన్‌లో 4వ సమావేశాలు మధ్యాహ్నం 12.10 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అదేరోజు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్టు తెలిసింది. సభ ఎన్నిరోజులు నిర్వహించాలి? ఎన్ని బిల్లులు ప్రవేశపెడతారు? ఏయే అంశాలపై చర్చ ఉంటుంది? తదితర విషయాలపై మొదటి రోజే స్పీకర్ అధ్యక్షతన అసెంబ్లీలో, శాసనమండలి చైర్మన్ అధ్యక్షతన శాసనమండలిలో జరిగే బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశాల్లో నిర్ణయం తీసుకోనున్నారు.

**బడ్జెట్‌పై కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష**

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శనివారం ప్రగతిభవన్‌లో ఆర్థికమంత్రి టీ హరీశ్‌రావు సహా పలువురు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థికశాఖ ఉన్నతాధికారులు గత కొన్ని రోజులుగా 2023-24 బడ్జెట్‌పై కసరత్తు చేస్తున్నవిషయం తెలిసిందే. బడ్జెట్ రూపకల్పనలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ప్రాధాన్యాలపై సీఎం కేసీఆర్ పలుసూచనలు చేసినట్టు తెలిసింది. వివిధ శాఖలకు గత బడ్జెట్‌లో కేటాయింపులు, చేసిన వ్యయం తదితర అంశాలపై నివేదికలు తెప్పించుకొని సమగ్రంగా చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం.

**ఒకటిన కేంద్ర బడ్జెట్**

కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో ప్రవేశపెడుతుంది. ఇందులో రాష్ట్రానికి సంబంధించి తేలాల్సిన లెక్కలు రెండు మాత్రమే ఉంటాయి. ఎఫ్ఆర్బీఎం పరిమితి ఎంత? కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వచ్చే వాటా ఎంత? వీటిపై కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చే నిధులపై అధికారులు ఒక అంచనాకు వస్తారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌ను వారం రోజుల్లో సిద్ధం చేసి ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం.

**రూ.3 లక్షల కోట్ల వరకు బడ్జెట్?**

ప్రస్తుత (2022-23) ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ వ్యయం ఇప్పటికే రూ.2 లక్షల కోట్లు దాటినట్టు అంచనా. ఇంకా మిగిలి ఉన్న రెండు నెలలు కూడా కలుపుకుంటే రూ.2.10 లక్షల కోట్ల నుంచి రూ.2.15 లక్షల కోట్ల వరకు లెక్క తేలుతుందని భావిస్తున్నారు. రాష్ట్ర సొంత ఆదాయ (స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూ) వృద్ధిలో తెలంగాణ దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించింది. దాదాపు 19 నుంచి 20 శాతం వృద్ధి నమోదు చేసినట్టు తెలుస్తున్నది. దేశ చరిత్రలోనే ఇంతవృద్ధి రేటు సాధించిన రాష్ట్రం మరొకటి లేదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.(ఈ లెక్కన 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్ రూ.2.85 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్ల వరకు ఉండొచ్చని ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా ఆర్థికంగా ఆంక్షలు విధించింది. కేంద్రం చర్యలతో దాదాపు రూ.15 వేల కోట్ల వరకు నష్టపోయామని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. పాత బకాయిలతోపాటు కేంద్ర బడ్జెట్‌లో మనకు న్యాయంగా దక్కాల్సిన నిధులను సక్రమంగా కేటాయిస్తే రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలపై కేటాయింపులు మరింత అధికంగా ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు

- మొదటి పేజి తరువాయి

కానున్నాయి. గవర్నర్ తో విభేదాలు తలెత్తిన నేపథ్యంలో... 2021 సెప్టెంబర్ 27న మొదలైన సమావేశాల కొనసాగింపుగానే ప్రభుత్వం అసెంబ్లీ సెషన్స్ నిర్వహిస్తూ వస్తోంది. గతేడాది బడ్జెట్ సమావేశాలు, ఆ తర్వాత సెప్టెంబర్?లో వారం పాటు సమావేశాలు, ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాగా ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 12.10 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. సమావేశాల ప్రారంభం రోజునే బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశముంది.

## పార్టీకి నష్టం కలిగేలా మాట్లాడితే చర్యలు తప్పవు

- మొదటి పేజి తరువాయి

వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో అందరినీ కలుపుకుని వెళ్లాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. పార్టీలో ఇంకా అంతర్గత కుమ్ములాటలు కొనసాగుతుంటే ఎన్నికలకు ఎప్పుడు వెళతామని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎవరూ మాట్లాడరాదని అన్నారు. తాను ఎవరికీ అనుకూలం కాదు, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

## ఇళ్లు డ్యామేజ్ అయితే పూర్తి బాధ్యత మాదే

- మొదటి పేజి తరువాయి

అధికారులు తీవ్రంగా శ్రమించినా ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. మంటలు, పొగ కారణంగా ఇబ్బందిపడుతున్న చుట్టుపక్కల బస్తీవాసుల కోసం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బిల్డింగ్ కూల్చివేత సమయంలో బస్తీవాసుల ఇండ్లకు డ్యామేజ్ జరిగితే పూర్తి బాధ్యత తమదేనని మంత్రి స్పష్టం చేశారు. నిట్ సిబ్బంది శుక్రవారం బిల్డింగ్ పరిశీలించారని సాయంత్రానికి స్టడీ రిపోర్ట్ ఇస్తారని మంత్రి తలసాని చెప్పారు. గతంలో అయ్యప్ప సొసైటీలో బిల్డింగ్ కూల్చివేతకు ఉపయోగించిన కొత్త టెక్నాలజీ ఇప్పుడు కూడా వాడుతామని చెప్పారు. బిల్డింగ్ లోపల చిక్కుకుపోయిన వారి గురించి ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. పొగ కారణంగా అసలు లోపల ఏమీ కనిపించడం లేదని, అలాంటప్పుడు మీడియాలో డెడ్ బాడీ దొరికిందని ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఈ నెల 25న ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి జనావాసాల మధ్య ఉన్న వ్యాపార సముదాయలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని తలసాని ప్రకటించారు.

## జంతు సంక్షేమానికి పాటుపడాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** జంతు సంక్షేమానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జంతు సంక్షేమం పై పశు సంవర్ధక శాఖ ముద్రించిన కరపత్రాన్ని అదనపు కలెక్టర్ రాజార్షి షా తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జంతువుల పట్ల కరుణ చూపాలన్నారు. జంతు సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తీసుకొచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు. మానవుల అవసరాలకు అనుగుణంగా అడవులు నరకడం, కొండలు, నదులు, సరస్సులు ఆక్రమించుకోవడం వల్ల జంతుజాలం అంతరించడంతో ప్రకృతి సమతుల్యత కోల్పోయి పలు వైపరీత్యాలకు దారితీస్తుందని తెలిపారు. మానవ తప్పిదాలతో జంతుజాలం తమ ఉనికిని కోల్పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జంతు రక్షణకు వన్యప్రాణి సంరక్షణ చట్టం, జంతు హింస నివారణ చట్టాలను చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు.

# పెట్టుబడులు 21000 కోట్లు

- మొదటి పేజి తరువాయి

ఆకట్టుకున్న తెలంగాణ పెవిలియన్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ ఈ సారి కూడా దావోస్‌లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు, వివిధ దేశాల వ్యాపార, వాణిజ్య సంస్థల అధినేతలు, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో భాగం పంచుకొనే మేధావులు, ఆర్థిక నిపుణులు ఈ పెవిలియన్‌ను సందర్శించారు. తెలంగాణ భౌగోళిక స్వరూపంతోపాటు 8 ఏండ్లలో వివిధ రంగాల్లో సాధించిన పెట్టుబడులు, పారిశ్రామిక, ఐటీ దాని అనుబంధ రంగాల్లో చేపట్టిన టీ హబ్, టీ వర్క్స్ కార్యక్రమాల సమాచారాన్ని ఆసక్తిగా తెలుసుకొన్నారు. కాళేశ్వరం భారీ ప్రాజెక్టు, ఇతర మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ విధానాలపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోలను వీక్షించారు. దావోస్‌లో అడుగుపెట్టిన మరుక్షణం నుంచే పెట్టుబడుల వేట మొదలుపెట్టిన తెలంగాణ బృందం.. అనుకొన్న లక్ష్యాన్ని సాధించింది. ఐదోసారి వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాలకు హాజరైన మంత్రి కేటీఆర్..ఎప్పటిలాగే తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురావడంలో విజయం సాధించారు.

**లక్ష్యాన్ని చేరుకొన్నాం: మంత్రి కేటీఆర్**

అద్భుతమైన పారిశ్రామిక విధానాలతోపాటు మౌలిక వసతులున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపైన పరిచయం చేసేందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాలు సరైనవని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సారి సమావేశాల్లోనూ తమ లక్ష్యాన్ని చేరుకొన్నామని చెప్పారు. నాలుగు రోజుల ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణకు దాదాపు రూ. 21 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. భవిష్యత్తు పెట్టుబడులకు సంబంధించి వివిధ వ్యాపార వాణిజ్య సంస్థలతో జరిపిన చర్చలు సానుకూల ఫలితాలను ఇస్తాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు. దావోస్ పర్యటనలో తనకు అడుగడుగునా తోడుగా ఉన్న తన బృందంలోని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రమోషన్, ఎన్నారై వ్యవహారాల స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఆటోమోటివ్స్ డైరెక్టర్ గోపాలకృష్ణన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్‌నాథ్‌రెడ్డి, డిజిటల్ మీడియా డైరెక్టర్ దిలీప్ కొణతంను ప్రత్యేకంగా అభినందించారు.

**కంపెనీలు, పెట్టుబడుల వివరాలు**

1 హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. రూ.16 వేల కోట్లతో మరో మూడు డాటా సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది.

2 రూ.150 కోట్లతో రాష్ట్రంలో గ్లోబల్ క్యాపబిలిటీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు వెబ్ పీటీ సంస్థ ప్రకటించింది. ఔట్ పేషెంట్ రిహాబిలిటేషన్ థెరపీలో రోగులు, వైద్య సంస్థలకు అవసరమయ్యే డి జిటల్ సేవలను అందించడంలో ఈ సం స్థకు అంతర్జాతీయంగా మంచి పేరుంది.

3 హైదరాబాద్‌లో అత్యాధునిక క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్టు యూరోఫిన్స్ ప్రకటించింది. భారతీయ ఔషధ మార్కెట్‌లో విస్తరించేందుకు ఈ క్యాంపస్‌ను నెలకొల్పనున్నట్టు ఫ్రాన్స్‌కు చెందిన ఈ కంపెనీ తెలిపింది. ఈ సంస్థ రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నది.

4 హైదరాబాద్‌లో డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు అపోలో టైర్స్ ముందుకొచ్చింది. ఈ సంస్థ డిజిటల్ ట్విన్స్, బ్లాక్ చైన్, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాలపై దృష్టి పెట్టింది. లండన్ తర్వాత హైదరాబాద్‌లోనే అపోలో టైర్స్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నది.

5 రూ.2 వేల కోట్లతో తెలంగాణలో హైపర్ సేల్ డాటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు భారతీ ఎయిర్‌టెల్ గ్రూప్ ప్రకటించింది.

6 తెలంగాణలో అల్లాక్స్ అడ్వాన్స్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.750 కోట్లతో మల్టీ గిగా వాట్ లిథియం క్యాథోడ్ మెటీరియల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నది. దీని ద్వారా 600 మంది నిపుణులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

7 తెలంగాణలో కార్యకలాపాలను రెట్టింపు చేస్తున్నట్టు పెప్సికో ప్రకటించింది. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్ కార్యకలాపాలను రెట్టింపు చేస్తున్నట్టు వెల్లడించింది. తమ ఉద్యోగుల సంఖ్యను 2,800 నుంచి 4 వేలకు పైగా పెంచుతున్నట్టు ప్రకటించింది.8 నాలుగో పారిశ్రామిక విప్లవానికి సంబంధించిన కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభిస్తామని ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొన్నది. హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాలపై ప్రధానంగా దృష్టి పెట్టే ఈ కేంద్రం ఏర్పాటు దేశంలోనే మొదటిది కావడం విశేషం.

# భూకబ్జా కేసులో బీఆర్ఎస్ కార్పొరేటర్ అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

హనుమకొండ కాకతీయ కాలనీ ఫేజ్ 2 లో సునీత అనే మహిళ పేరు మీద ఉన్న 200 గజాల స్థలంపై కార్పొరేటర్? వేముల శ్రీనివాస్? కన్నుపడింది. డెవలప్?మెంట్ పేరుతో ఆ స్థలాన్ని అప్పగించాలని సునీత దంపతులను పలుమార్లు అడిగాడు. అప్పటికే ఆ స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు ఆమె పర్మిషన్? కూడా తీసుకున్నారు. దీంతో ఆ స్థలాన్ని కార్పొరేటర్?కు ఇచ్చేందుకు నిరాకరించింది. స్థలాన్ని ఎలాగైన చేజిక్కించుకోవాలనే ఆలోచనతో ఈ నెల 13న తన అనుచరులతో అక్కడికి వెళ్లిన వేముల శ్రీనివాస్? బాధితులు నిర్మించుకున్న కాంపౌండ్? వాల్?ను కూలగొట్టి దౌర్జన్యం చేశాడు. తమను బెదిరింపులకు గురిచేయడంతోపాటు ఆస్తి ధ్వంసం చేయడంతో ఈ నెల 17న బాధితులు హనుమకొండ పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు.. సీపీ ఏవీ రంగనాథ్? ఆదేశాలతో కార్పొరేటర్? వేముల శ్రీనివాస్?, అతని డ్రైవర్? పడాల కుమారస్వామిపై ఐపీసీ 427, 447, 506 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులను వైద్య పరీక్షల అనంతరం హనుమకొండ సెకండ్? జేఎఫ్?సీఎం ముందు హాజరు పరిచి, మేజిస్ట్రేట్? ఆదేశాలతో ఖమ్మం జైలుకు తరలించారు. కాగా భూకబ్జా నేపథ్యంలో అధికార పార్టీ కార్పొరేటర్? ను జైలుకు తరలించడంతో మిగతా కబ్జాకోరుల్లోనూ గుబులుమొదలైంది.

## మీ శిక్షణకు రూ.75 వేలు ఖర్చయింది.. తిరిగివ్వండి!

- మొదటి పేజి తరువాయి

ఖర్చులు తగ్గించుకునే పేరుతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్న జాబితాలోకి టెక్ దిగ్గజం 'విప్రో' కూడా చేరింది. అయితే, మిగతా కంపెనీలతో పోలిస్తే విప్రో ఒకడుగు ముందుకేసి ఉద్యోగుల నుంచి సొమ్ము కూడా వసూలు చేసుకునే ప్రయత్నం చేసింది. ఉద్యోగంలోకి తీసుకున్నాక శిక్షణ కోసం వారిపై వెచ్చించిన సొమ్మును తిరిగి రాబట్టుకునేందుకు నోటీసులు జారీ చేసింది. ఆ తర్వాత ఆ సొమ్మును మాఫీ చేస్తున్నట్లు సదరు ఉద్యోగులకు లేఖలు పంపింది.

విప్రోలో ఇటీవల చేరిన 452 మంది ఫ్రెషర్లకు ఆ కంపెనీ షాక్ ఇచ్చింది. కంపెనీ అంతర్గత మదింపులో వారి పనితీరు బాగాలేదని తేలిందని చెబుతూ, వాళ్లను ఉద్యోగంలో నుంచి తీసేసింది. అంతేకాదు, శిక్షణ కోసం వారిపై కంపెనీ రూ.75 వేలు వెచ్చించిందని, ఆ మొత్తాన్ని కంపెనీకి కట్టేయాలని నోటీసులు కూడా పంపింది. ఓవైపు ఉద్యోగం ఊడిందన్న ఆవేదనలో ఉన్న వారికి ఈ నోటీసులు ఆందోళనలోకి నెట్టాయి. అయితే, ఈ మొత్తాన్ని మాఫీ చేస్తున్నట్లు విప్రో తాజాగా లేఖలు పంపడంతో కొంత ఉపశమనం దక్కింది.

## కేసీఆర్ తిట్లను ఏపీ ప్రజలు మరిచిపోలేదు

- మొదటి పేజి తరువాయి

చెప్పారు. ఏపీ ప్రయోజనాలను దెబ్బ తీసింది కేసీఆర్ అనే విషయాన్ని రాష్ట్రంలోని పిల్లలను అడిగినా చెపుతారని అన్నారు. ఏపీ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే ఆయన రాష్ట్రంలోకి అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ గురించి తాను చేసిన వ్యాఖ్యలకు సిగ్గుపడుతున్నానని చెప్పి, తల వంచి క్షమాపణ చెప్పాలని అన్నారు. బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి ఎవరూ వెళ్లరని తెలిపారు.

## న్యూజిలాండ్ కొత్త ప్రధానిగా క్రిస్ హిప్కిన్స్!

- మొదటి పేజి తరువాయి

అధికారికంగా ఎన్నుకుంటారు. తర్వాత న్యూజిలాండ్ 41వ ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. "క్రిస్ హిప్కిన్స్ నామినేషన్‌ను ఆమోదించడానికి, ఆయన్ను పార్టీ నాయకుడిగా ఎన్నుకోవడానికి ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు సమావేశమవుతాం" అని లేబర్ పార్టీ సీనియర్ సభ్యుడు డంకన్ వెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ప్రధాని పదవికి రాజీనామా ప్రకటించి జెసిండా ఆర్డెర్న్ అందరికీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె స్థానాన్ని భర్తీ చేసేందుకు లేబర్ పార్టీలో 44 ఏళ్ల క్రిస్ కు మాత్రమే నామినేషన్ దక్కింది. ప్రస్తుతం హెూం, విద్యా శాఖ మంత్రిగా క్రిస్ పని చేస్తున్నారు. ప్రధానిగా ఎన్నికైతే వచ్చే అక్టోబర్ దాకా ఆ పదవిలో కొనసాగుతారు. అక్టోబర్ 14న న్యూజిలాండ్ లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. క్రిస్ హిప్కిన్స్ 2008లో తొలిసారి పార్లమెంట్ కు ఎన్నికయ్యారు. 2020 నవంబర్ లో కరోనా రెస్పాన్స్ శాఖ మంత్రిగా పనిచేశారు. కరోనా కట్టడిలో కీలక పాత్ర పోషించి గుర్తింపు పొందారు.

## అమెరికా అధ్యక్ష పీఠంపై కన్నేసిన భారత సంతతి మహిళ!

- మొదటి పేజి తరువాయి

భారత సంతతికి చెందిన మహిళ నిక్కీ హేలీ అగ్రరాజ్యం అధ్యక్ష బరిలో నిలిచే అవకాశం కనిపిస్తోంది. రాజకీయాలతో పాటు దౌత్యపర అంశాల్లోనూ ఆమెకు మంచి అనుభవం ఉంది. గతంలో హేలీ సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేశారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో 2017 నుంచి 2018 వరకు ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా వ్యవహరించారు. ఈ క్రమంలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీపై ఆమె ఈ మధ్య మాట్లాడారు. రిపబ్లికన్ పార్టీ కీలక నాయకురాలిగా ఎదిగిన ఆమె త్వరలోనే దీనిపై తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పారు. ప్రస్తుత అధ్యక్షుడు, డెమొక్రాట్ నేత జో బైడెన్‌కు మరో అవకాశం ఇవ్వకూడదని ఆమె స్పష్టం చేశారు. అగ్రరాజ్యం అధ్యక్ష పదవికి పోటీ చేసేటప్పుడు రెండు విషయాలు పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని హేలీ తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త నాయకత్వం అవసరమా? ఆ కొత్త నాయకత్వానికి తానే నేతృత్వం వహించాలా? అనే విషయాలపై ఆలోచించాలని చెప్పారు. ప్రస్తుతం అమెరికాకు కొత్త నాయకత్వం అవసరం అనేది తన అభిప్రాయమని నిక్కీ స్పష్టం చేశారు. అమెరికాను కొత్త బాటలో నడిపించగలనన్న ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. తాను ఎప్పుడూ రేసులో ఓడిపోలేదని గుర్తు చేశారు. అలాగే ఇక మీదట కూడా ఓడిపోనని చెప్పారు. కాగా, ప్రస్తుతం భారత సంతతి మహిళ అయిన కమలా హారిస్ అమెరికా ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు.

## గద్దర్‌కు సీఎం కేసీఆర్ రూ. 150 కోట్లిచ్చిండు

- మొదటి పేజి తరువాయి

దోచుకున్న మోడీ, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ అవసరమా అని ప్రశ్నించారు. అభివృద్ధి జరగాలంటే కేఏ పాల్ అధికారంలోకి రావాలని, ప్రజాశాంతి పార్టీలో చేరుతామని లక్షల మంది వాట్సప్ మెసేజ్?లు చేస్తున్నారని పాల్ చెప్పారు. 70 శాతం తెలంగాణ ప్రజలు కేఏ పాల్? పాలన కోరుకుంటున్నారని.. బంగారు తెలంగాణ కావాలనుకునేవారు ప్రజా శాంతి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌కు మోదీ.. పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

- మొదటి పేజి తరువాయి

వందేభారత్ రైలును ప్రారంభించారు. అప్పుడు వాయిదా పడిన హైదరాబాద్ పర్యటనను వచ్చే నెలకు మార్చారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. మరోవైపు తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో బీజేపీ ఉంది. ఈ క్రమంలో బీజేపీ జాతీయ నేతలు క్రమం తప్పకుండా తెలంగాణకు వస్తున్నారు. వచ్చే నెలలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా రాష్ట్రానికి రాబోతున్నారు.

## గల్లంతైన వారిలో ఒక మృతదేహం గుర్తింపు

- మొదటి పేజి తరువాయి

జరిగిన సమయంలో స్టోర్స్ లో పనిచేస్తున్న వసీం, జునైద్, జహీర్ అందులో చిక్కుకుపోయారు. బీహార్?కు చెందిన ఈ ముగ్గురు యువకులు ఏడాదిగా స్టోర్స్?లో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. మంటల్లో చిక్కుకుపోయిన వసీం, జునైద్, జహీర్ లను రక్షించేందుకు రెస్క్యూ టీం అన్ని ప్రయత్నాలు చేసింది. అయినా ఫలితం లేకుండా పోయింది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన - కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్



124 డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల ముస్లిం స్మశానవాటికలో కోటి యాభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ గారు మాట్లాడుతూ బొందలగడ్డ సుందరికరణ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, ఫజల్, ఇస్మాయిల్, %రాజు% శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 108 సేవలు అభినందనీయం



**అడ్డగుడూర్ మండల** :యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చౌళ్లరామారాం గ్రామానికి చెందిన చిలుక బాబి 29 సంవత్సరాలు కాన్పు కొరకు అంబులెన్స్ సేవలు కోరగా వెంటనే స్పందించి హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గ మధ్యంలో పణిగిరి గ్రామం దాటక నొప్పులు అధికమై టెక్నీషియన్ అంబులెన్స్ పక్కకు అపించి సాధారణ ప్రసవం చేయగా పండటి బాబుకు జన్మనిచ్చింది తదుపరి. చికిత్స కొరకు తల్లి బిడ్డను సూర్యాపేట లోని ఏరియా మత శిశు హాస్పిటల్ కు తరలంచినట్లు 108 సిబ్బంది ఇ.యం.టి ఎస్ భాస్కర్, ఫైల్ట్ లాదినేని సోమేశ్వర్ తెలిపారు. వారి బంధువులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం





**మేడ్చల్ జిల్లా** : కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో(5) ఐదు లక్షల రూపాయల సాధారణ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కో ఆప్షన్ మెంబర్ గండి నరసయ్య ,భూమా విజయ పాల్, డివిజన్ అధ్యక్షులు జక్కుల భాస్కర్ ,ఉపాధ్యక్షులు నాగేష్ , జనరల్ సెక్రెటరీ చందు, బి సి సెల్ అధ్యక్షులు గణేష్ ,బీసీ సెల్ అధ్యక్షులు కృష్ణ , శ్రీనివాస్ యాదగిరి , జోహార్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్న బాలరాజు , ఎస్ సి సెల్ అధ్యక్షులు ప్రకాష్ , ముకుందం , కాలనీ పెద్దలు మాజీ వార్డ్ మెంబర్ గజ్జలు రాంచందర్, కాలనీ అధ్యక్షులు కుమార్, రాంనర్సయ్య, శ్రీనివాస్,రాజమౌళి, ప్రభాకర్ మరియు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంటాక్ట్ నిర్లక్ష్యం రాత్రి వాహనం అదుపు తప్పి బోల్తా



**ఇబ్రహీంపట్నం,** ఇబ్రహీంపట్నం స్థానిక ఎమ్మెల్యే స్వగ్రామమైన ఎలిమినేడు నుంచి ఇబ్రహీంపట్నం వెడల్పు కోసం కంకర పోసి గాలికి వదిలేశారు. కంకర పోసిన వెంటనే రోడ్ రోలర్ తో పనిచేయకుండా వదిలేయడంతో వచ్చి పోయే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కురవడమే కాకుండా అనుకున్న సమయం కంటే ఎక్కువ సమయాన్ని తీసుకొని కాలయాపన చేస్తున్న రోడ్డు కాంటాక్ట్ నిర్లక్ష్యం వలన రాత్రి వాహనం అదుపు తప్పి రాత్రి 11:40 నిమిషాలకు క్వాలిస్ బండి బోల్తా పడింది. బండి బోల్తా పడటంతో మహేష్ మహారాజ్ కుటుంబానికి తీవ్ర గాయాలు అయ్యాయి బండిలో ఉన్న తన భార్య చంద్రకళ కు చెతికి తీవ్ర గాయం ఎలాగలాగో ప్రాణాపాయ నుండి బయటపడ్డారు. ఈ సందర్భంగా మహేష్ మహారాజ్ మాట్లాడుతూ రోడ్డు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మా కుటుంబానికి కలిగిన ఇలాంటి దురదృష్టకరమైన సంఘటన మరి ఏ కుటుంబానికి కూడా జరగకూడదని ఆ దేవుని వేడుకుంటూ రోడ్డు పనులను కాలయాపన చేయకుండా తొందరగా చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టర్లు ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి పనులను పూర్తి చేయాలని తెలిపారు.

## అభాగ్యులకు అండ గా బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్....



(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 21)ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ పరిధిలోని సీఎస్ నగర్ లో కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన లింగ చారి (34)సం కు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

## న్యాయం కోసం మున్సిపల్ కమిషనర్ ని ఆశ్రయించిన బాధితులు



అబ్దుల్లాపూర్మెట్టు మండలం, పెద్దఅంబార్పేట మున్సిపాలిటీ, పసుమాముల గ్రామ సర్వే నెంబర్ 442 లో గల 18 ప్లాట్లకు గత 10 సంవత్సరాలు నుండి ఉన్న 30 ఫీట్ల రోడ్డును దౌర్జన్యంగా కబ్జా చేయడమే కాకుండా ప్లాట్స్ యజమానులు రెండు నెలల క్రితం అధికారికంగా తీసుకున్న కరెంట్ లైన్ రాత్రికి రాత్రే తొలగించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేయగా సమస్యపై స్పందించిన కమీషనర్, ఆర్ఐ, చైర్పర్సన్ లతో కలిసి కబ్జాకు గురైన రోడ్డును సందర్శించి సంబంధింత బాధితుల నుండి పూర్తి వివరాలు తెలుసుకుని కారకులైన వారిపై రెవిన్యూ అధికారుల సమన్వయంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పిల్లలు చదువులకు, వివాహాలకు, వృద్దాప్యంలో తమకు ఉపయోగపడతాయని పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేసిన తమ ప్లాట్స్ లోకి దారిలేదని మీరు ఇంతకాలం ఉపయోగించుకుంది నా భూమి అని మా వెంచర్ లోకి 2021లో వచ్చిన కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ప్రీకాస్ట్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసారని, కిరాయి మనుషులతో కరెంట్ సర్వీస్ లైన్ పూర్తిగా కట్ చేశారని ఇదేంటి అని ప్రశ్నించిన తమపై నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంతటి దుర్మార్గానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వాపోయారు. ఈ కార్యక్రమంలో బాధిత ప్లాట్స్ యజమానులు ఎస్. లూయిస్ రెడ్డి, పుబ్బ ప్రసాద్, లింగస్వామి, ప్రతాప్ రెడ్డి, విజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## గవర్నమెంట్ స్కూల్లను పట్టించుకోని ప్రభుత్వం



- భాజపా రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఎల్బీనగర్ కార్యక్రమంలో భాజపా రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ డివిజన్లోని పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సామ రంగారెడ్డి పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి చెత్తను ఊడ్చి శుభ్రం చేయడం జరిగింది అదేవిధంగా పాఠశాలల్లో ఉన్నటువంటి మరుగుదొడ్లను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో విద్యా బోధన పూర్తిగా గాలికి వదిలేసిందిని అన్నారు. కేవలం నామమాత్రంగానే నిర్వహిస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమాల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి పాఠశాలకు డైనింగ్ హాల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరై నెలలు గడుస్తున్న భవన నిర్మాణని సగంలోని ఆపేశారు. ఈ యొక్క పాఠశాలలో 1160 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ 12 టాయిలెట్స్ మాత్రమే ఉండడంతో విద్యార్థినిలకు విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్నది. సిబ్బంది 18 మంది ఉండడంతో విద్యార్థులకు తరగతులు జరగక ఖాళీగా కూర్చుని వెళ్లిపోతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు పార్వతి, ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం.

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి మధుసూదన్ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇంటిదగ్గర పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు హోంవర్క్ చదువుకునే విధంగా చూడాలని ప్రతిరోజు బడికి వచ్చే విధంగా వారిని చూడాలని అన్నారు. పిల్లల చదువుపై దృష్టి సారించి ప్రతి నిమిషం వారిపై దృష్టి సారించి చదువుపై విశ్వాసం ఏర్పడి చదువులో ముందుకు రాణించే విధంగా భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత స్థాయి స్థికరాలకు ఎదిగే విధంగా తయారు చేస్తామని అన్నారు పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ పిల్లలకు మధ్యాహ్న భోజన విషయంలో పౌష్టికమైన ఆహారం అందిస్తున్నామని పాఠశాలలో పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పనకు అవి త్రాగేమంచినీరు కావచ్చు మధ్యాహ్నం భోజనం పిల్లల చదువు పై మరియు టాయిలెట్స్ రూమ్స్ ఇలా అన్ని రకాల సౌకర్యాలకు కృషి చేస్తామని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ డి నర్సింలు, అన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రజాక్, భారతి, సంధ్యారాణి, సంధ్య, మాజీ ఎస్ఎంసి చైర్మన్ రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యానికి కేంద్ర బడ్జెట్లో 10%, 6% నిధులు కేటాయించాలి

### తెలంగాణ పౌర స్పందన వేదిక




**ఎల్బీనగర్** : కేంద్ర బడ్జెట్లో విద్యరంగానికి 10 శాతం, వైద్యరంగానికి 6 శాతం నిధులు కేటాయించలని తెలంగాణ పౌర స్పందన వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. శనివారం రోజున హయత్ నగర్ బస్టాండ్ ఆవరణలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. విద్య, వైద్య రంగంలో నిధులు కేంద్ర బడ్జెట్ లో పెంచాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి, రమాదేవి, కావ్య, పల్లవి, పారంద రమేష్, మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై సర్కారు ప్రత్యేక దృష్టి



- అతి త్వరలో తొర్రూరులో ఆయిల్ పామ్ పరిశ్రమ
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూర్ డివిజన్ :**

ఆయిల్‌పామ్ సాగుపై తెలంగాణ సర్కారు ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

శనివారం హనుమకొండలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తో కలిసి ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎండి సురేందర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.

మండలంలోని గోపాలగిరి గ్రామంలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తుల పరిశ్రమ త్వరగా ఏర్పాటు చేయాలని ప్రతినిధులు మంత్రిని కోరగా, వేగవంతంగా నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే మండలంలోని హరిపిరాలలో 40 ఎకరాల్లో నర్సరీ ఏర్పాటైందని, ఆయా గ్రామాల్లో సాగు సైతం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ**

రైతులను ఆయిల్‌పామ్ సాగువైపు మళ్లించేందుకు అవగాహన కల్పిస్తోందని, ఇప్పటికే విస్తరణ కోసం రూ.1,000 కోట్లు కేటాయించిన సర్కారు.. ఈ ఏడాది ఎంపిక చేసిన 26 జిల్లాల్లో 2 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

దేశ వ్యాప్తంగా దాదాపు 9.25 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని, 90 నుంచి 100 లక్షల టన్నుల లోటును దిగుమతుల ద్వారా సమకూర్చుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో 1993 నుంచి ఇప్పటి వరకు 68,440 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్? సాగు చేపట్టారన్నారు. సరైన ప్రోత్సాహం కొరవడటంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లారని గుర్తు చేశారు.

సీఎం కెసిఆర్

నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ఎంతో ప్రోత్సహిస్తుందని, రైతులకు సబ్సిడీ తో మొక్కలు, డ్రిప్ వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కనీసం రెండు, మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలిగిన ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు.ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక దిగుబడి వస్తుందని,రైతులు ఆయిల్ ఫామ్ పంటను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంత్రిని కలిసిన వారిలో జి ఎం సుధాకర్ రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ అబార్షన్లు చట్టరీత్యా నేరం ...

- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ నాగవాణి




**తొర్రూర్ డివిజన్** : జిల్లా బాలల పరిరక్షణ విభాగం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా బేటి పడావో బేటి బచావో మరియు లింగ నిర్ధారణ నిరోధక చట్టం 1994 చట్టంపై రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ లకు వందేమాతరం ఫౌండేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ నాగవాణి గారు మాట్లాడుత సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత ఉందని ,అందువల్లే ఆడపిల్లలు పుట్టకమునుపే లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి అబార్షన్లు చేస్తున్నారనీ, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని,మహబూబాబాద్ జిల్లాలో అబార్షన్లు చేయడానికి, దత్తతలు ఇవ్వడానికి మధ్యవర్తులుగా ప్రైవేటు ప్రాక్టీషనర్స్ ఆర్ఎంపీ మధ్యవర్తులుగా ఉంటున్నారని , తొర్రూరు డివిజన్లో ఆర్ఎంపీలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ సిఐ సత్యనారాయణ గారు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్.అంకుస్ మాట్లాడుతూ ఎవరైనా రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ సెంటర్లో నడిపితే అలాగే ప్రైవేటు మరియు ఆర్ఎంపీలు అబార్షన్లు చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎస్సై రాజు ,బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ లక్ష్మీ ,బాలల సంక్షేమ అధికారులు వీరన్న ,నరేష్ , షేక్.అంకూష్, సర్పంచ్ లింగన్న గౌడ్ ,వెంకన్న ,%=వీూ% లు నవీన్ , విద్యాసాగర్ ,చైల్డ్ లైన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
ఆదివారం | మేడ్చల్
22 జనవరి 2023
www.subhatelangana.in



# ఆయిల్‌పామ్ సాగుపై సర్కారు ప్రత్యేక దృష్టి

- అతి త్వరలో తొర్రూరులో ఆయిల్ పామ్ పరిశ్రమ
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూర్ డివిజన్** :ఆయిల్‌పామ్ సాగుపై తెలంగాణ సర్కారు ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

శనివారం హనుమకొండలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తో కలిసి ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎండి సురేందర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.
మండలంలోని గోపాలగిరి గ్రామంలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తుల పరిశ్రమ త్వరగా ఏర్పాటు చేయాలని ప్రతినిధులు మంత్రిని కోరగా, వేగవంతంగా నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే మండలంలోని హరిపిరాలలో 40 ఎకరాల్లో నర్సరీ ఏర్పాటైందని, ఆయా గ్రామాల్లో సాగు సైతం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ**

రైతులను ఆయిల్‌పామ్ సాగువైపు మళ్లించేందుకు అవగాహన కల్పిస్తోందని, ఇప్పటికే విస్తరణ కోసం రూ.1,000 కోట్లు కేటాయించిన సర్కారు.. ఈ ఏడాది ఎంపిక చేసిన 26 జిల్లాల్లో 2 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.
దేశ వ్యాప్తంగా దాదాపు 9.25 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని, 90 నుంచి 100 లక్షల టన్నుల లోటును దిగుమతుల ద్వారా సమకూర్చుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో 1993 నుంచి ఇప్పటి వరకు 68,440 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్? సాగు చేపట్టారన్నారు. సరైన ప్రోత్సాహం కొరవడటంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లారని గుర్తు చేశారు.
సీఎం కెసిఆర్
నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ఎంతో ప్రోత్సహిస్తుందని, రైతులకు సబ్సిడీ తో మొక్కలు, డ్రిప్ వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కనీసం రెండు, మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలిగిన ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు.ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక దిగుబడి వస్తుందని,రైతులు ఆయిల్ ఫామ్ పంటను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
మంత్రిని కలిసిన వారిలో జి ఎం సుధాకర్ రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకుల మద్దతు బీఆర్ఎస్ కే

- కాంట్రాక్టు అధ్యాపకుల మద్దతు బీఆర్ఎస్ కేనని మాదిగ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బరిగల నారాయణ తెలిపారు.



**తొర్రూర్ డివిజన్** :శనివారం డివిజన్ కేంద్రంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు.
కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తామని హామీనిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు మద్దతుగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను బలపరుస్తామని తీర్మానించారు.

**ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ....**

కాంట్రాక్ట్ అధ్యాపకుల పట్ల సీఎం కేసీఆర్ కు ప్రత్యేక శ్రద్ధ ఉందని, దానిలో భాగంగానే కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించాడని తెలిపారు. దానికి కృతజ్ఞతగా భారత రాష్ట్ర సమితి పాల్గొనే ప్రతి ఎన్నికల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులు పూర్తి మద్దతును తెలుపుతామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాలకులు చేసినటువంటి బానిస, వెట్టిచాకిరి ప్రతిరూపమైన కాంట్రాక్ట్ వ్యవస్థను సమూలంగా రూపుమాపేందుకు 2016లో యాక్టు నెంబర్ 2 ను సవరించి జీవో నెంబర్ 16ని విడుదల చేసి కాంట్రాక్ట్ వ్యవస్థ నుండి విముక్తి కల్పించారని తెలిపారు. కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 17న అధ్యాపకుల రెగ్యులరైజేషన్ జీవో కాపీని తొందరగా విడుదల చేసి కాంట్రాక్ట్ అధ్యాపకుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు.
అదేవిధంగ పూర్తిస్థాయిలో జనరల్ బదిలీలను చేపట్టాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లా నాయకులు పెద్దూరి వెంకటేశ్వర్లు, కందికొండ బాబు, కూన సతీష్ మరియు , కక్కెర్ల రామ్మూర్తి, లడే మహేందర్, ఉబ్బని నరసయ్య, చెన్నమల శివరామకృష్ణ, మరిపట్ల మల్లేశం, బుర్ర రవికుమార్ , మరసకట్ల అనిల్ కుమార్, కొత్త సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం సర్పంచ్ లింగన్న గౌడ్ కు సన్మానం




**తొర్రూర్ డివిజన్** :తొర్రూర్ మండలంలోని వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ ఆర్ఎంపీగా సేవలందించి సర్పంచ్ గా ఎన్నికై ఆదర్శ గ్రామంగా జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని తొర్రూరు డివిజన్ ఆర్ఎంపీ యూనియన్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు షేక్ అంకూస్ అన్నారు. శనివారం ఆర్ఎంపి సంఘం ఆధ్వర్యంలో శీలం లింగన్న గౌడ్ ను స్థానిక సీఐ సత్యనారాయణ, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ సుంకరనేని డాక్టర్ నాగమణి లతో కలసి శాలువలతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ గా గ్రామస్తులకు వైద్య సేవలు అందించారని,సర్పంచ్ గా ఎన్నికై ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అందించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ యూనియన్ మండల అధ్యక్షుడు గుడిశాల నవీన్,జిల్లా కార్యదర్శి సత్యం, ప్రధాన కార్యదర్శి కళాధర్, జగదీష్, కమలాకర్ రెడ్డి, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి.

## భారతీయ యాదవ సమితి (బీవైఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్.








**తొర్రూర్ డివిజన్** : సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి గ్రామంలో యాదవుల చరిత్ర కలిగిన గొల్లగట్టు జాతర పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని భారత యాదవ సమితి (బివైఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేష్ యాదవ్ అన్నారు. తెలంగాణలోనే రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన సూర్యాపేట జిల్లాలో దురాజ్పల్లి గ్రామంలో నిర్వహించే జాతరకు పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామం నుండి దేవరపెట్టే మహాయాత్ర ప్రారంభమవుతుంది.... కావున శనివారం దేవరపెట్టె మహా యాత్రను ప్రారంభించేందుక ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు యాదవ పూజారులు దేవరపెట్టే కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవరపెట్టే మహాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిద్ధి రమేష్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదవుల గొల్లగట్టు జాతర వెయ్యి సంత్సరాల పూర్వం చరిత్ర కలిగిన ఆచారం నమ్మకాలతో.... సమ్మక్క సారక్క జాతర తరువాత అతిపెద్ద 2వ జాతర గొల్లగట్టు లింగమంతుల జాతర కావున ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని... దేవరపెట్టే యాత్రను ప్రభుత్వ లంచానలతో చేయ్యాలి. ఈ ఉత్సవంలో భాగంగా దేవరపెట్టే మహాయాత్ర ను చీకటాయ్ పాలెం గ్రామం నుండి వచ్చే ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్ యాదవ్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్, లీగల్ అడ్వాయిజర్ బొర్రాజ్ శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు తోకల శ్రీనివాస్ యాదవ్, ఒల్లపు మధుసూదన్ యాదవ్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు కాయిత సతీష్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘము నాయకులు నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాస కార్యక్రమం




- అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- కంటాయపాలెం సర్పంచ్ నరేడ్ల శ్రీపాల్ రెడ్డి
- అంగన్వాడీ కేంద్రాల సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జలగం సునీత కోరారు.

**తొర్రూర్ డివిజన్** : శనివారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. సూపర్వైజర్ జలగం సునీతతో కలిసి సర్పంచ్ నరెడ్ల శ్రీపాల్ రెడ్డి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

**ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ....**

పోషకాహారం లోపంతో బాధపడే చిన్నారులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భావి పౌరులుగా ఎదగాల్సిన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండా లనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంక్షే మ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా పోషకాహారాన్ని అందజేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక,అంగన్వాడీ టీచర్ సురేఖ,బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.....

- మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ ...........
- బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు.





**తొర్రూర్ డివిజన్** : శనివారం డివిజన్ కేంద్రంలోని 15వ వార్డులో బస్టాండ్ లోపల ఉన్న చెత్తాచెదారాన్ని డోజర్ సాయంతో చేయించడం జరిగింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిపోయే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు.

**కమిషనర్ మాట్లాడుతూ....**

అపరిశుభ్ర వాతావరణంతో వ్యాధులు ప్రబలుతాయని, ఆరోగ్యంగా ఉండేలా పరిసరాలను పరిశుభ్రంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను. పరిశుభ్రంగా ఉంచుకొని మున్సిపాలిటీ చెత్త సేకరణకు వచ్చే బండ్లకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు.
ఖాళీగా ఉన్న చెత్తాచెదారం వేయకుండా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరు.
ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమం నడుస్తున్నందున 18 సంవత్సరాల పైబడిన వారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే 700 మంది పైగా కంటి పరీక్షలకూ హాజరయ్యారన్నారు. ప్రతి ఒక్కరూ అన్నారం రోడ్డు పి హెచ్ సి సబ్ సెంటర్ నందు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించు కోవాలన్నారు. తొర్రూరు పట్టణంలో నూతనంగా ఇల్లు నిర్మించుకోవా లనుకున్నవారు ఆన్లైన్లో ఇంటి పర్మిషన్ తీసుకున్న తర్వాతనే ఐదు ఫీట్ల సెట్ బ్యాక్ తో ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎవరైతే పర్మిషన్ లేకుండా ఇల్లు నిర్మాణం చేస్తారో వారికి ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే నిర్మాణాన్ని నిలుపుదల చేస్తామన్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాలు సెల్ఫ్ అసైన్మెంట్ చేసుకోవాలన్నారు. ఇంటి నెంబర్ కోసం మున్సిపాలిటీ ఆన్లైన్లో చూపిన విధంగా దస్తావేజులు సమర్పించి ఆన్లైన్లో అప్లై చేసుకుని ఇంటి నెంబర్ తీసుకోవాలన్నారు. ఇంటి నెంబర్ కొరకు సమాచారం తప్పుగా ఉన్నట్లయితే మున్సిపల్ రాష్ట్ర చట్టం 2019 ప్రకారం 25 రెట్లు జరిమానా తో పాటు వాస్తవ పన్ను విధించి వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఇంటి యజమాని సరైన సమాచారం ఇవ్వాలని సూచించారు.

# తొర్రూర్ లో బాలికల ప్రభుత్వ హైస్కూల్ ఏర్పాటుకై ధర్నా




**తొర్రూర్ డివిజన్** : డివిజన్ కేంద్రమైన తొర్రూరులో వందలాదిమంది విద్యార్థినిలు తన చదువును కొనసాగించుకోవటానికి అనుకూలంగా ఉండాలంటే బాలికలకు ప్రభుత్వ హైస్కూల్ ప్రత్యేకంగా ఉండాలని తమ్మెర విశ్వేశ్వరరావు, కొత్తపల్లి రవి,బొల్లం అశోక్, సుంచు సంతోష్, ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు.నేడు తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట పరిష్కార వేదిక ఆధ్వర్యంలో తొర్రూర్ ప్రభుత్వ హైస్కూల్ గేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పోరాట వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు,కో కన్వీనర్స్ కొత్తపల్లి రవి,బల్ల అశోక్ ల తో పాటు సుంచు సంతోష్,ఆలకుంట్ల సాయిలు లు మాట్లాడుతూ వందలాదిమంది పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థినిలు ఉన్నారని అన్నారు. ప్రైవేటు స్కూల్స్లో ఫీజుల భారం మోయలేక ప్రభుత్వ స్కూలుకు వస్తున్న విద్యార్థినిలకు అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. సంతోషంగా ఉత్సాహంగా అన్ని వర్గాల విద్యార్థినిలు తమ చదువులను సాగించాలంటే తొర్రూర్ లో బాలికలకు ప్రత్యేక ప్రభుత్వ హైస్కూల్ కావాలని వారు డిమాండ్ చేశారు.గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రత్యేక బాలికల హైస్కూల్ డిమాండ్ అనేక వర్గాల నుండి వస్తున్న ఈ ప్రాంతం నుంచి ఎన్ని కవుతున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులు మరియు అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శించారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి పలుమార్లు తీసుకుపోయిన స్పందించడం లేదని వారు ఆరోపించారు. ప్రజాప్రతినిధులు అధికారులు తక్షణం నిర్ణయం తీసుకొని బాలికలకు ప్రభుత్వ ప్రత్యేక హైస్కూల్ ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఎండి అమీర్,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి భూక్య సంతోష్ లు మాట్లాడుతూ బాలికలకు ప్రత్యేక ప్రభుత్వ హైస్కూల్ ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి యాకూబ్ గట్టు శ్రీమన్నారాయణ,యు లింగయ్య,ఎండి షరీఫ్ లతోపాటు విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....

# మండల నాగేశ్వరరావు భౌతికాయనికి నివాళులర్పించిన సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్



**అడ్డగుదూర్ మండల** :కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన మండల నాగేశ్వరరావు
మండల నాగేశ్వరరావు ఆకల మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు
భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఎం అడ్డగుదూర్ మండల నాయకుడు కోటమర్తి నివాసి మండల నాగేశ్వరరావు ఆకల మరణం పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి. జహంగీర్ మాట్లాడుతూ పార్టీకి నిబద్ధతగా పని చేసి పార్టీ కార్యక్రమలను అమలు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులు నాగేశ్వరరావు అన్ని అన్నారు. మండల కేంద్రానికి బునాది గాని కాల్వ విషయంలో అనేక సార్లు కార్యక్రమాలు రూపొందించిన నాయకుడు నాగేశ్వరరావు అన్ని అన్నారు. అదేవిధంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ మండల నాగేశ్వరరావు విద్యార్థి,యువజన సంఘాలలో పని చేసి నిత్యం ప్రజలకోసం ప్రజలను చైతన్య పరచడం కోసం ప్రజానాట్యమండలిలో రాష్ట్ర స్థాయిలో పని చేసిన నాయకుడు నాగేశ్వరరావు అన్ని అన్నారు. నాగేశ్వరరావు ఆశయం కోసం అయితే పోరాటాలు నిర్వహించరో ఆయన ఆశయాల కోసం మేము కూడా పోరాటాలు ఉధృతం చేసి మండల నాయకుల నాగేశ్వరరావు ఆశయాల కోసం పని చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సీపీఎం తిరుమలగిరి మండల కార్యదర్శి కడెం లింగయ్య,సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు.అనిల్ కుమార్,సీపీఎం మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు,ఎర్ర భూపాల్ రెడ్డి,కందుల ఐళ్లమళ్లు,భూపతి నర్సయ్య,శ్రీను,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి....



**కుత్బుల్లాపూర్** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం పరిధిలోని సిటీ పాలస్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి .తాను మాట్లాడుతూ డివిజన్ లో 55 బూత్ లు స్థాయి కమిటీ లు పూర్తేచయాలి అని కోరారు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా అగరవేయడం కాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ , అల్ ఇండియ దళిత సేన ఆవిజె జేమ్స్ ,సువారి శ్రీనివాస్,అమర్ బాబు పండరి రావు,గూడా ఐల్లయ్య గౌడ్ , సుజాత ధన్ రెడ్డి నారాయణ రెడ్డి,గణేష్ వీరేష్ గుప్తా ,డివిజన్ నాయకులు ,సంతోష్ ముదిరాజ్ ,శ్రీశైలం యాదవ్ ,సంపంగి వెంకటేష్ ,మల్లేష్ ,అబ్బాస్ ,ప్రవీణ్ ,వాసు ,ప్రకాష్ ,సతీష్ ,గురు ,శివ,ప్రభాకర్ ,రవి ,జగన్ మరియు మహిళా నాయకులు యాదమ్మ ,గౌశియా బేగం ,హసీనా ,అన్నపూర్ణ ,మంజుల రెడ్డి ,మరియు యువజన నాయకులు , ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com